క్లుప్తంగా

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషిచేయాలి

వలిగొండ : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని బుంగ సునీల్ అన్నారు. శనివారం మండల కేంద్రం లోని తోర్రూర్ చౌరస్తాలో బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో మామిళ్ల రత్నయ్య, పోలేపాక నాగేందర్, కిష్ట ఫర్, పవన్‌కుమార్, కృష్ణ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

వలిగొండ : మండలంలోని వేములకొండ మూసీ పరివాహక ప్రాంతం నుంచి అనుమతు లు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను స్థానిక పోలీసులు శనివారం పట్టుకు న్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ప్రభాకర్ తెలిపారు.

దుప్పట్లు పంపిణీ

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో ఆయాన్ష్ భార్గవ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం నిరుపేద లకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బోదుల మురళి, రిజ్వాన్, నరేష్, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

గుండాల : మండలంలోని వస్తాకొండూర్ గ్రామానికి చెందిన నిరుపేద కాసగాని రాము లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో శనివారం ఆయన కుటుంబానికి ఆలేరు మార్కెట్ మాజీ చైర్మన్, బీజేపీ రాష్ట్ర నాయ కుడు పడాల శ్రీనివాస్ రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మరాటి బీరప్ప, రమేష్, ఉప సర్పంచ్ లక్ష్మయ్య, ఎరుకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు అందజేత

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని గుజ్జ గ్రామానికి చెందిన కోటగిరి కవితకు సీఎంఆర్ఎఫ్ క్రింద మంజురైన రూ.60వేల విలువ గల చెక్కును బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ కవిత ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

భువనగిరి : మండలంలోని బస్వాపురం గ్రామానికి చెందిన పిట్టల అశోక్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.40వేలు చెక్కును గ్రామ సర్పంచ్ కస్తూరి మంజుల శనివారం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉడుత రామచంద్రయ్య, మదర్ డైయిరీ డైరెక్టర్ కస్తూరి పాండు, నాయ కులు చంద్రమ్మ, ఉపసర్పంచ్ అరుణ, వెంకటే ష్, లక్ష్మి, విజయ్, నవీన్, గోపాల్ ఉన్నారు.

భువనగిరి : మండలంలోని ఆకుతోటబావి తం డాకు చెందిన కేతావత్ రవీందర్‌కు రూ.15వే లు, రేణుకకు రూ.16వేలు, ధరావత్ దివ్యకు రూ.35వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం గ్రామ సర్పంచ్ సక్రమ్మ, ఉపసర్పం చ్ సాలమ్మ అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ మహేందర్ ఉన్నారు.

ముస్లింలకు 12శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

బీబీనగర్ : ముస్లింలకు కల్పించాల్సిన 12శాతం రిజర్వేషన్‌ను అమలు చేయాలని ముస్లిం జేఏసీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రం లో ముస్లింల జేఏసీ జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అఫ్జల్, ఆబేద్ అలీ, జావిద్ ఖాద్రీ, అతహర్, దస్తగిరి, మిస్బా, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ కిట్ల పంపిణీ



క్రికెట్ కిట్లను పంపిణీ చేస్తున్న నాయకులు

వలిగొండ : మండలంలోని వెలువర్తిలో శనివారం పైళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమ కూర్చిన క్రికెట్ కిట్లను టీఆర్ఎస్ నాయకులు క్రీడాకారులకు అందజేశారు. కార్యక్రమంలో తుమ్మల వెంకట్‌రెడ్డి, లింగస్వామి, సాగర్ రెడ్డి, శేఖర్‌రెడ్డి, రాములు, సుధాకర్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

భువనగిరి : మండలంలోని ఆకుతోటబావితం డా గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి నిధు లు మంజూరు చేసినందుకు శనివారం గ్రామం లో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి చిత్రపటానికి బీఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు హలవత్‌రెడ్డి, భువ నగిరి పీఏసీఎస్ వైస్ చైర్మన్ మహేందర్ నాయక్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ ఎస్ ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి చెందు తున్నాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సక్రమ్మ, ఉపసర్పంచ్ సాలమ్మ, వార్డుసభ్యులు తిరుపతి, జేమ్లానాయక్, నరేష్ ఉన్నారు.

గాలిపటాల పంపిణీ

యాదగిరిగుట్ట : మున్సిపాలిటీలోని 4వ వార్డు కౌన్సిలర్ సీస విజయలక్ష్మీకృష్ణగౌడ్ చిన్నారు లకు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శనివారం గాలిపటాలు పంపిణీ చేశారు. కార్య క్రమంలో బీమగాని మల్లేష్‌గౌడ్, పాండవుల భాస్కర్‌గౌడ్, పుట్ట భాస్కర్, వాసు, శంకర్, ప్రభాకర్, నగేష్, మంజుల, నర్మద, బాల మణి, లక్ష్మి తదితరులున్నారు.

వాడవాడలా 'భోగి' సంబరాలు

యాదాద్రి జిల్లా వ్యాప్తంగా శనివారం భోగి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకు న్నారు. ఈ సందర్భంగా ఉదయం తమ ఇళ్ల ఎదుట మహిళలు రంగురంగుల ముగ్గులు వేశారు. అందులో గొబ్బెమ్మలను పెట్టి, రేగు పండ్లు, నవధాన్యాలు వేశారు. అనంతరం భోగి మంటలు వేసుకున్నారు. గంగిరెద్దులు ఇంటి ముందుకు వచ్చి సందడి చేశాయి.

- సాక్షినెట్‌వర్క్



యాదగిరిగుట్టలో భోగి వేడుకలను నిర్వహిస్తున్న ప్రజలు



భువనగిరి : పట్టణంలో గాంధీనగర్‌లో భోగి మంటలు వేసిన స్థానికులు



సంస్థాన్ నారాయణపురం : అల్లందేవిచెర్వులో భోగి మంటలు..



చౌటుప్పల్‌లో భోగి మంటలు వేస్తున్న మార్నింగ్ వాకర్స్



మోటకొండూర్‌లో పగటి వేషధారుల విన్యాసాలు



రామన్నపేట : సిరిపురం దేవీనగర్‌లో..



మోటకొండూర్ : చందేపల్లిలో భోగి మంటలు వేస్తున్న గ్రామస్తులు



బీబీనగర్‌లో భోగి మంటలు వేస్తున్న ఆర్యవైశ్యులు



ఆత్మకూరు(ఎం)లో ముగ్గులు వేస్తున్న మహిళలు



భువనగిరి : గొబ్బెమ్మలు పెడుతున్న మహిళలు



యాదగిరిగుట్ట రూరల్ : వంగపల్లిలో భోగి వేడుకల్లో పాల్గొన్న బీర్ల అయిలయ్య



భూదాన్ పోచంపల్లిలో ముగ్గు వేస్తున్న మహిళలు

● పండుగకు ఏటా ఒకే చోట



యాదగిరిగుట్ట మండలం మాసాయిపేటలో 15ఏళ్లుగా అంతా ఒకే చోట కలిసి సంక్రాం తి పండుగ జరుపుకుంటున్న వంటేరు సువర్ణ-ఇంద్రారెడ్డి కుమారుడు, కూతుళ్లు, అల్లుళ్లు, మనుమరాళ్లు

సేవా కార్యక్రమాల్లో ముందుండాలి

చౌటుప్పల్ : ప్రతిఒక్కరూ సేవా కార్యక్రమాల్లో ముందుండాలని ఎస్‌ఐ సైదులు అన్నారు. కందరక్షి జిత వ్యాధిగ్రస్తుల కోసం దివీస్ పరిశ్రమ ఉద్యోగు లు సమకూర్చిన నిత్యావసర సరుకులను శనివారం ఆయన పంపిణీ చేశారు. ప్రతిఒక్కరూ దివ్యాంగు లకు తమవంతు చేయూత అందించాలని సూచిం చారు. కార్యక్రమంలో దివ్వెల నాగేశ్వర్‌రావు, రామ కృష్ణ, కృష్ణంనాయుడు, చిన్నబాబు, శివరాం, తాతారావు, దుర్గారావు, సురేష్, ప్రసాద్ ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

భువనగిరి : పట్టణంలో తెలంగాణ రాష్ట్రీయ ఉపా ధ్యాయ పండిత పరిషత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన క్యాలెండర్, డైరీని శనివారం మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఏవీ కిరణ్‌కుమార్, సం ఘం జిల్లా అధ్యక్షుడు కందుల ఉపేందర్, కోశా ధికారి ఎర్రబెల్లి నాగమల్లు, ఉపేందర్, దయానంద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్ : మండల కేంద్రంలో జిల్లా ఫొటోగ్రాఫర్స్ అసోషియేషన్ క్యాలెండర్‌ను శనివారం ఆ యూనియన్ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్ర మంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు బీమిడి మాధవరెడ్డి, సభ్యులు శివరామిరెడ్డి, బాలకృష్ణ, శ్రీనివాస్, నర్సింహారెడ్డి, బాల్‌రాజు, దశరథ, మనోహర్, శ్రీకాంత్, సురేష్, నవీన్ పాల్గొన్నారు.

గ్రామాల్లో సంక్రాంతి ముగ్గుల పోటీలు



సంస్థాన్ నారాయణపురం : బహుమతులు అందజేస్తున్న నాయకులు



భువనగిరిటౌన్ : బహుమతులు అందజేస్తున్న షేక్ ఉస్మాన్‌షరీఫ్, వివేకానంద

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని పెద్దకందు కూరులో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శనివారం గ్రామపంచాయతీ ఆవరణంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామం లోని మహిళలు పోటీల్లో పాల్గొన్నారు. అనంతరం పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు మంగ నర్సింహులు, సర్పంచ్ బీమగాని రాములు, సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి కాలే స్వామి, మం డల కార్యదర్శి పోశెట్టి, నరసింహ, మల్లేష్, కిషన్, సుజాత, వెంకటేష్, మహిళలు పాల్గొన్నారు.

భువనగిరి : పట్టణంలోని 23వ వార్డులో నిర్వహిం చిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు పట్టణ సీఐ సత్యనారాయణ బహుమతులు అందజే శారు. పట్టణంలోని హౌజింగ్ బోర్డు కాలనీ నిర్వ హించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి కౌన్సిలర్లు ప్రమోద్‌కుమార్ బహుమతులు అందజే శారు. భువనగిరి రూరల్ పోలీస్‌స్టేషన్ ఎదుట మహిళా పోలీసులు ముగ్గులు వేశారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ ఎస్ ఆవరణలో సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం నేతాజీ యువజన మండలి, శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ లను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సం ఖ్యలో మహిళలు పోటీల్లో పాల్గొన్నారు. కార్యక్ర మంలో సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవితాఇంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, రైతు సమితి జిల్లా సభ్యుడు బీసు ధనల క్ష్మి, ఉపసర్పంచ్ దొంతరబోయిన నవ్య, నేతాజీ యువజన మండలి అధ్యక్షుడు పి.శ్యంతన్‌రాజు, శివాజీ యువజన మండలి అధ్యక్షుడు కొరె మల్లేశం , మాజీ అధ్యక్షుడు మల్లేశంగౌడ్ పాల్గొన్నారు.

రామన్నపేట : సంక్రాంతి పండుగను పురస్కరించు కొని శనివారం పలుగ్రామాల్లో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. వెల్లంకిలో డీవైఎఫ్‌ఐ ఆధ్వ ర్యంలో, కక్కిరేణిలో విజయాడైయిరీ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

ఎఫ్ఎస్‌సీఏ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ

వలిగొండ : మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో స్థానిక ఎఫ్ఎస్ సీఏ (ఫ్రెండ్స్ స్పోర్ట్స్ కల్చరర్ అసోసియే షన్) ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించి విజే తలకు నగదు బహుమతులు అందజేశారు. అరూర్ లో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముగ్గులపోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజే శారు. కార్యక్రమంలో తుమ్మల నర్సయ్య, పబ్బు ఉపేందర్, బండారు నర్సింహారెడ్డి, సత్యనారాయ ణ, సురేష్, బాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని పలు వార్డుల్లో సం క్రాంతి పండుగను పురస్కరించుకొని డీవైఎఫ్‌ఐ, ఐద్వా, ఎస్ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు బహు మతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, ఆయా సం ఘాల నాయకులు దేప రాజు, ఎండీ.ఖయ్యూం, సుర్కంటి బాలరాంరెడ్డి, నరేష్, ఆజం, భరత్, రేష్మ, అండాలు, నవనీత, ప్రకాష్, విఘ్నేష్, మనోజ్,



చౌటుప్పల్‌లో ముగ్గులను పరిశీలిస్తున్న డీవైఎఫ్‌ఐ నాయకులు



ఆత్మకూరు(ఎం)లో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

తదితరులు ఉన్నారు.

ఫక్కీరుగూడెంలో ముగ్గుల పోటీలు

బొమ్మలరామారం : మండలంలోని ఫక్కీరుగూడెం లో శనివారం భోగి పండుగ సందర్భంగా మహిళ లకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు సర్పంచ్ మేడబోయిన గణే ష్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మేడబోయిన మల్లేష్, మల్లెబోయిన కృ ష్ణయ్య, ప్రభాకర్, హరినాథ్, వెంకటేష్, శంక రయ్య, మల్లేష్, రామచంద్రయ్య పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

భువనగిరిటౌన్ : మహిళలు అన్ని రంగాలలో రాణిం చాలని సీనియర్ స్టేజి కళాకారుడు షేక్ ఉస్మాన్ షరీఫ్ కోరారు. శనివారం పట్టణంలోని హనుమాన్ వాడలో డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైఎల్ఎన్ఎస్ బ్యాంక్ వైస్ చైర్మన్ కొలుపుల వివేకానంద, డాక్టర్ జాహ్నవి, నాయకులు బర్ల వెంకటేష్, ఆరే విజయ్, గీస అంజయ్య, కృష్ణ, శ్రీనిజ, సుహనా, శ్రవణ్, వం శీ, అజయ్‌సింగ్, విక్రాంత్ ఉన్నారు.

డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని గుజ్జ గ్రామంలో శనివారం డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు వెలిజాల భిక్షం జ్ఞాపకార్థం వారి కుం టుంబ సభ్యుల సహకారంతో బహుమతులు అంద జేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మైల యాదవరెడ్డి, వెలిజాల గోపిక, బోమ్మగాని వెంకన్న, వెంకటేశం, రాజేందర్‌సింగ్, సంజీవరెడ్డి, గోపాల్, యాదమ్మ తదితరులున్నారు.



భువనగిరి : ముగ్గులు వేస్తున్న మహిళలు, యువతులు



రామన్నపేట : వెల్లంకిలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు



వలిగొండలో ముగ్గులు వేసిన మహిళలు

కనులపండువగా గోదాదేవి కల్యాణం

రామన్నపేట : మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం, సిరిపురం శ్రీ సీతారామాంజనే యస్వామి దేవాలయంలో శనివారం గోదాదేవి సమేత రంగనాథస్వామి కల్యాణ మహోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. రామన్నపేట సర్పంచ్ గోదాసు శిరీషాదంపతులు పట్టువస్త్రాలను సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. వేడుకల్లో జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్మోహన్, సర్పంచ్‌లు గోదాసు శిరీషాపృథ్వీరాజ్, అప్పం లక్ష్మీ నర్సు, ఎంపీటీసీలు బడుగు రమేష్, ఆలయ చైర్మన్లు లవనం ఉపేందర్, రాపోలు స్వామి, జెల్ల వెంకటేశం, బందెల రాములు, ముక్కాముల దుర్గయ్య, సిందం లింగయ్య, కోట సుధాకర్, గోదాసు సుగ్రీవులు, నరేష్, రమేష్, సూర్య నారాయణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని శ్రీ వేంకటే శ్వర స్వామి, దాచారం గ్రామంలోని శ్రీరామచంద్ర స్వామి ఆలయాలలో భోగి పండుగను పురస్కరిం చుకొని శనివారం పద్మావతిగోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణం, హోమాలు ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ దాత ఎగమాటి రాంరెడ్డి అరుణ దంపతులు, ఆలయ కమిటీ అధ్యక్షుడు సోలిపురం చంద్రారెడ్డి, కాలనీ అధ్యక్షుడు గనగాని నర్సింహ, గుండగోని రామచంద్రు, కొప్పుల కరు ణాకర్‌రెడ్డి పాల్గొన్నారు. దాచారంలో ధర్మకర్తలు అక్కెనపల్లి వాసుదేవరావు దంపతులు, అక్కెనపల్లి నర్సింహారావు దంపతులు, సర్పంచ్ అండెం రజిత, మాజీ సర్పంచ్‌లు కడమంచి వస్తాద్, మల్లయ్య, మాజీ ఎంపీటీసీ యాదగిరి, రాంరెడ్డి పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో గోదాదేవి వేణుగోపాలస్వామి కల్యాణాన్ని శనివారం భక్తులు ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కుంచాల సుశీల అంజిరెడ్డి, శ్రీనివాస్‌శర్మ భక్తులు పాల్గొన్నారు.

భువనగిరి : పట్టణంలోని శ్రీరాంనగర్‌లో గల గోవిందస్వామి దేవాలయంలో శనివారం గోదాదేవి కల్యాణం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాయిని కృష్ణ, వైస్‌చైర్మన్ సరగడ వెంకటేశ్వర్లు, అర్చకులు నరేష్, సభ్యులు పసుపు నూరి నాగభూషణం, నాగేందర్, మహేష్, రవి,



వలిగొండ : శ్రీమత్స్యగిరి ఆలయంలో గోదాదేవి కల్యాణంలో తాళిబొట్టు చూపిస్తున్న అర్చకుడు



రామన్నపేటలో పట్టువస్త్రాలను తీసుకెళ్తున్న సర్పంచ్ శిరీష, భక్తులు

శ్రీనివాస్, వెంకటేష్, రామకృష్ణ పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని వెంకటాపురంలోగల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో, మండల కేంద్రంలోని శ్రీ రామచంద్రస్వామి ఆల యంలో శనివారం ధనుర్మాసోత్సవాల్లో భాగంగా గోదా సమేత శ్రీ రంగనాయక స్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం మండలం లోని జంగారెడ్డిపల్లెకు చెందిన బద్దం పుల్లారెడ్డి దం పతుల సౌజన్యంతో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీపీ నూతి రమేష్, జెడ్పీటీసీ వాకిటి పద్మా అనంతరెడ్డి, ముద్దసాని కిరణ్‌రెడ్డి, ఆలయ కార్యనిర్వాహన అధికారి జయరామయ్య, కుంభం విద్యాసాగర్ రెడ్డి, బచ్చు శ్రీనివాస్, యశోద, భాగ్యమ్మ, భిక్షపతి, శేఖర్, యాదగిరి, శమంత, వేదపండితులు, భక్తులు పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం శ్రీగోదాదేవి రం నాథస్వామి కల్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీకృష్ణమాచార్యులు శ్రీగోదాదేవికి తరుప్పావై పర్వ లు, పాశురాల పఠనం, అష్టోత్తర నామాలు నిర్వ హించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వ హించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చింతకిం ది రామదాసు, వైస్ చైర్మన్ రాచకొండ స్వామి, కమిటీ సభ్యులు బొద్దుల వెంకటేశం, బోగ లక్ష్మీ నారాయణ, భాస్కర్, పాండు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని కనుముకుల గ్రామంలో శ్రీ గోదా పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వ రస్వామి దేవాలయంలో శనివారం శ్రీ గోదారంగ నాథుల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు.



మోత్కూరులో వేంకటేశ్వర స్వామి ఆలయంలో కల్యాణంలో పాల్గొన్న భక్తులు

అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దంపతులు, దేవాలయ నిర్మాణ ధర్మకర్తలు పుష్పలత మల్లారెడ్డి, సర్పంచ్ కోట అంజిరెడ్డి, ఉపసర్పంచ్ పాక నర్సింహ, పాలాది యాదగిరి, భక్తులు పాల్గొన్నారు. పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణస్వామి దేవాలయం లో రాత్రి నిర్వహించిన శ్రీ లక్ష్మీనారాయణస్వామి, గోదాదేవి కల్యాణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టి పోలు విజయలక్ష్మీశ్రీనివాస్, వైస్‌చైర్మన్ బాత్క లిం గస్వామి, దేవాలయ కమిటీ చైర్మన్ అంకం యాద గిరి, నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్ : మండల కేంద్రంలోని శ్రీవేణుగోపాల స్వామి ఆలయంలో శనివారం గోదాదేవి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా సీతాఫల్‌మండికి చెందిన కందరి శ్రీనివాస్, మంజుల, సాయికీర్తనలు స్వామివారికి రూ.1.45ల క్షల విలువ గల కిరీటాలను బహూకరించారు. కార్య క్రమంలో సర్పంచ్ భాగ్యలక్ష్మి శ్రీనివాస్, ఆలయ చైర్మన్ విజయమనోహర్, ఎర్రం మనోహర్, అశోక్, ప్రవీణ్, ప్రవీణ్, నరేష్, నరసింహ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



గుండాలలో వేణుగోపాలస్వామి ఆలయంలో కల్యాణం చేస్తున్న భక్తులు



రాజాపేట : గోదా రంగనాయకుల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



బీబీనగర్ : కల్యాణంలో పాల్గొన్న భక్తులు

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

గుండాల : క్రీడలతో స్నేహభావం పెంపొందుతుం దని వైస్ఎంపీపీ మహేశ్వరం మహేందర్‌రెడ్డి అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించు కొని మండలంలోని వస్తాకొండూర్‌లో నిర్వహిం చిన గ్రామస్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ పిట్టల హేమలతపూర్ణచంద్, ఉపసర్పంచ్ లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ పిట్టల సోమయ్య, బీఆర్ ఎస్ నాయకులు సోమన్న, మధు పాల్గొన్నారు.



గుండాల : క్రీడలు ప్రారంభిస్తున్న వైస్ఎంపీపీ



బీబీనగర్ : పోటీల్లో పాల్గొన్న యువకులు

క్రికెట్ టోర్నమెంట్ పోటీలు

బీబీనగర్ : మండలంలోని భట్టుగూడెంలో సంక్రాం తి పండుగను పురస్కరించుకొని మాజీ ఎంపీటీసీ దాసమోని వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను శనివారం నిర్వహిం చారు. అనంతరం గెలుపొందిన టీంలకు బహుమ తులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు అంబటి సుభాష్‌రెడ్డి, అంబటి తరుణ్‌రెడ్డి, నాయ కులు శ్రీశైలం, రామాంజనేయులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి ఊరేగింపు

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలో శ్రీ అయ్యప్పస్వా మి భక్త సమాజం ఆధ్వర్యంలో శనివారం మకర విలక్ పురస్కరించుకొని శ్రీ అయ్యప్పస్వామి ఊరే గింపును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గురుస్వాములు రాపోలు రామచంద్రం, ఎన్నం శివకుమార్, భారత లవకుమార్, గోపాల్, వెంకటేష్ పాల్గొన్నారు.

సంతకాల సేకరణ

గుండాల : బీసీ జనాభా దామాషా ప్రకారం రిజర్వే షన్లు పెంచాలని కోరుతూ మండల కేంద్రంలో బీఎస్పీ ఆధ్వర్యంలో శనివారం కోటి సంతకాల సేక రణ చేపట్టారు. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా మహిళా కన్వీనర్ కొమ్ము సరిత, పసునారి సంతోష మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్య క్షుడు గడ్డం శ్రీకాంత్, అనిల్‌కుమార్, లింగస్వామి, ప్రకాష్, రాజుయాదవ్, సురేష్ పాల్గొన్నారు.